ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 02.04.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

**1.** ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రకటనలు చేశారన్న కేసులో పతంజలి ఆయుర్వేద సంస్థాని సుప్రీంకోర్టు ఈరోజు తీవ్రంగా మందలించింది.

**2.** తన మూడవ పడవీకాలంలో భారత్ ను మూడవ అతి పెద్ద అర్ధ వ్యవస్థగా చేస్తానని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉత్తరాఖండ్ ఎన్నికల ప్రచారంలో పునరుద్ఘాటించారు.

**3.** ఉత్తరాది సరిహద్దుల వద్ద ఉద్రిక్తత పెరగకుండా చూసేందుకు జరుగుతున్న శాంతి చర్చలు ఫలిస్తాయని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

**4.** ఛత్తీస్‌గఢ్‌లో ఈరోజు భద్రతా బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో తొమ్మిది మంది మావోయిస్టులు మరణించారు.

**SC – PATANJALI:** ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రకటనలు జారీ చేశారన్న కేసులో పతంజలి ఆయుర్వేద సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆచార్య బాలకృష్ణ , సహవ్యవస్థపకుడు బాబా రామ్ దేవుని సుప్రీంకోర్టు ఈరోజు తీవ్రంగా మందలించింది. జస్టి స్ హిమ కోహ్లీ , జస్టిస్ ఎహసానుద్దీన్ అమాన్లతో కూడిన ధర్మసనం పతంజలి ప్రకటనలకు వ్యతిరేకంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ దాఖలు చేసిన పిటిషన్ పై ఈరోజు విచారణ జరిపింది. హలోపతి వైద్య విధానామ్ పై దాడి చేస్తూ కొన్ని రకాల వ్యాధులను తాము నయం చేస్తామని అంటూ పతంజలి జారీ చేసిన ప్రకటనలపై ఐఎంఏ ఈ ఫిర్యాదు చేస్తుంది. ఇందుకు సంబంధించి ఆశ్చర్య బాలకృష్ణ దాఖలు చేసిన తృప్తి కలిగించలేదని వివరణ ఆమోదయోగ్యం కాదని కోర్టు పేర్కొంది. సమకాలీన వైద్యాన్ని అవమానం చేస్తూ జారి అయిన ఈ ప్రకటనలకు గాను పతంజలిపై

ఎందుకు చర్య  తీసుకోలేదని కోర్టు ఆయుష్ మంత్రిత్వ శాఖను కూడా ప్రశ్నించింది అయితే వారం రోజుల్లో  మరొక ఎఫిడబిట్ దాకలు చేసేందుకు రామ్ దేవ్ బాబాకు బాలకృష్ణకు చివరి అవకాశం ఇస్తున్నట్లు ధర్మాసనం పేర్కొంది.

NSD

**SC- SANJAY SINGH:** ఢిల్లీ మద్యం విధానం కుంభకోణం కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ కు సుప్రీంకోర్టు ఈరోజు బేల్ మంజూరు చేసింది. జస్టిస్ సంజీవ కన్నా , జస్టి స్ దీపాంకర్ దత్త , జస్టిస్ ప్రసన్న వరాలే తో కూడిన ధర్మాసనం విచారణ పెండింగ్ ఉన్న కారణంగా సంజయ్ సింధును విడుదల చేయవచ్చునని ఆయన బెయిల్ కాలల్లో రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనవచ్చునని తెలియజే          సింది.   అయితే ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ జరుగుతున్న దర్యాప్తుకు సంబంధించి బహిరంగంగా ఎటువంటి ప్రకటన చేయడానికి వీలులేదని అంటూ సుప్రీంకోర్టు విచారణ న్యాయస్థానం విడుదలకు సంబంధించిన షరతులను నిర్ధారించవచ్చునని చెప్పింది గత అక్టోబర్లో అరెస్ట్ అయిన సంజయ్ సింగ్ ప్రస్తుతం ఢిల్లీ తీహార్ చేతిలో ఉన్నారు.

NSD

**FUR. REV. PM- UTTARAKHAND ELECTION CAMPAIGN:** తన మూడవ పదవీకాలంలో భారతం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా చేస్తానని ప్రధానమంత్రి బీజేపీ సీనియర్ నాయకుడు నరేంద్ర మోడీ పునరుద్ఘాటించారు  . లోక్సభ ఎన్నికలకు ఉత్తరాఖండ్లో మొదటి ఎన్నికల సభలో రుద్రపూర్ లో మాట్లాడుతూ ఆయన ఎండీఏ ప్రభుత్వం రాష్ట్రం అభివృద్ధి కోసం తీసుకున్న చర్యలను వివరించారు పార్లమెంటరీ నియోజకవర్గం వర్గానికి సంబంధించిన ఎన్నికల సభలో ఆయన మాట్లాడారు . కాంగ్రెస్ పార్టీ పౌరసత్వ సవరణ చట్టం ద్వారా భారతీయులకు పోరాసత్వం కల్పించడాన్ని వ్యతిరేకించిందని జాతి ప్రయోజనాలను ఆ పార్టీ విస్మరిస్తోందని ఆయన వివరించారు . భారతీయ జనతా పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే అవినీతిపై పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన చెప్పారు  . కేంద్ర సహాయ మంత్రి బిజెపి అభ్యర్థి అజయ్ భట్ కాంగ్రెస్ అభ్యర్థి ప్రకాష్ జోషికి వ్యతిరేకంగా ఈ నియోజకవర్గంలో

పోటీ చేస్తున్నారు. రాష్ట్రంలో ఐదు లోక్సభ స్థానాలకు మొదటి విడతలో ఏప్రిల్ 19వ తేదీన పోలింగ్ జరగనుంది ఉత్తరఖండ్లో 83 లక్షల 37వేల మంది ఓటర్లు 55 మంది అభ్యర్థుల రాజకీయ కవితవ్యాన్ని తెలుస్తారు.

NSD

**JAIPUR-PM RALLY**: రాజస్థాన్లోని జైపూర్ లో కోర్ట్ పుత్లి సమీపంలో కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈరోజు తొలి ఎన్నికల ర్యాలీని ఉద్దేశించి ప్రసంగించారు . 2014లోనూ 2019లో భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో మొత్తం 25 స్థానాలను గెలుచుకుందని , ఈసారి కూడా అదే విధమైన విజయం సాధించనిందని ఆయన చెప్పారు. ఇది సార్వత్రిక ఎన్నిక కాదని అభివృద్ధి చెందిన భారత్ అభివృద్ధి చెందిన రాజస్థాన్ అని ఆయన అన్నారు. ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఎన్నికలు నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీని ఇండికూటమిని విమర్శిస్తూ ఆయన ప్రతిపక్షాలు దేశం కోసం కాక తమ కుటుంబాలను కాపాడుకునేందుకు ఈ ఎన్నికలో పోరాడుతున్నాయని చెప్పారు . ఇది మొదటిసారిగా ప్రతిపక్షాలు తమ కుటుంబాలను కాపాడుకునేందుకు ర్యాలీలో పాల్గొంటున్న ఎందుకని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. దేశాన్ని కాపాడి సౌభాగ్యవంతంగా చీర్చిదిదెందుకు ఎన్నికలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు.

NSD

**CONGRESS-EC MEET:** రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల్లో తప్పుదోవ పట్టించే విచ్చినకరమైన ప్రకటనలను నిలుపు చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందం ఈరోజు న్యూఢిల్లీలో ఎన్నికల కమిషన్ను కలుసుకుంది. సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సల్మాన్ కుర్షిత్ ... తమ పార్టీ ఆంధ్రప్రదేశ్లో ఇప్పటికే అమలులో ఉన్న పథకాలకు సంబంధించిన ప్రకటనల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఫోటో తొలగించాలని కోరామని చెప్పారు. విచిన్నకరమైన ప్రకటనలు, నకిలీ ఫేక్ ప్రకటనలను తొలగించేందుకు ఎన్నికల కమిషన్ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలని కూడా కాంగ్రెస్ ప్రతినిధి బృందం కోరింది.

NSD

**CONGRESS KATCHATHEEVU:** శ్రీలంకలోని కచ్చ  తీవు ద్వీపం అంశం గురించి ఎంతగానో మాట్లాడుతున్న వారు చైనా పేరు ఎత్తేందుకు కూడా భయపడుతున్నారని అంటూ కాంగ్రెస్ పార్టీ ఈరోజు బిజెపి పై విమర్శలు చే  సింది. న్యూఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ పార్టీ నాయకుడు మనీష్ తివారి చైనా సైన్యం భారత సరిహద్దు గుండా చొరబడి  ఇప్పటికీ నాలుగేళ్లు దాటిందని చైనా విషయానికొస్తే ప్రభుత్వం నిశ్శబ్దంగా ఉండిపోతోందని ఆరోపించారు. కచ్చతీవు గురించి మాట్లాడేవారు  1971లో మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ప్రపంచ పటాన్ని మార్చివే సరైన విషయం మర్చిపోయారని ఆయన అన్నారు.

NSD

**KISHAN:** వచ్చే లోక్ సభ ఎన్నికలు దేశ ప్రధానమంత్రిని నిర్ణయిస్తాయని కేంద్రమంత్రి  , బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు తమ పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలోని అంబర్ పేట్ లో జరిగిన ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతూ కిషన్ రెడ్డి... కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు మోదీ నాయకత్వం విస్తరించిందని చెప్పారు. కోవిడ్-19 వంటి మహమ్మారితో సహా దేశంలోని పలు సమస్యలను మోదీ పరిష్కరించారని కిషన్ రెడ్డి అన్నారు.

పిఎన్

**RAJNATH-COMMANDER CONFERENCE**: ఉత్తరాది సరిహద్దుల్లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితిని ఎదుర్కొనేందుకు సైన్యం ఉనికిని తగ్గించడం , ఎటువంటి ఘర్షణ లేకుండా చూడడమే మార్గమని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు  . ఉత్తరాది సరిహద్దుల వద్ద ఉద్రిక్తత పెరగకుండా చూసేందుకు జరుగుతున్న శాంతి చర్చలు పలుస్తాయని రక్షణ మంత్రి విశ్వాసం వ్యక్తం  చేశారు. న్యూఢిల్లీలో ఈరోజు సైనిక కమాండర్ల సదస్సును ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆయన సైన్యం సరిహద్దుల వద్ద కూడా ఎంతగానో సమర్థవంతంగా పనిచేస్తున్నాయని అన్నారు. దేశ సరిహద్దులను కాపాడడంలో సైన్యం అత్యుత్తమ ప్రదర్శన

కనబరుస్తుందని, ఉగ్రవాదంపై పోరాటంలోనూ అవసరమైనప్పుడల్లా పౌర యంత్రంగానికి సహాయం అందించడంలోనూ సైన్యం పాత్ర కొనియాడ తగదని అన్నారు . ప్రాంతంలో సమన్వయంతో తీసుకుంటున్న చర్యల వల్ల ఆ ప్రాంతంలో స్థిరత్వం పెరుగుతోందని అదే పరిస్థితి కొనగాసాగాలని రక్షణ మంత్రి అన్నారు. భవిష్యత్తులో వచ్చే యుద్ధాల్లో అసమాన్యమైన కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన యుద్ధం వస్తుందన్న విషయాన్ని గుర్తించాలని పౌర పరిశ్రమలతో కలిసి సైన్యం ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానాలను అభివృద్ధి పరచడంలో ఎన్నో చర్యలు తీసుకుంటుందని ఆయన చెప్పారు . ఆర్మీ కమాండర్స్ కాన్ఫరెన్స్ సందర్భంగా భారత సైన్యంలో అత్యున్నత నాయకత్వం ప్రస్తుత భద్రత పరిస్థితి సరిహద్దుల వద్ద పరిస్థితి మన వద్ద ఉన్న భద్రత యంత్రాంగాలు ఎదుర్కొంటున్న సవాల గురించి ప్రధానంగా చర్చించింది.
NSD

**MAOISTS:** ఛత్తీస్‌గఢ్‌లో ఈరోజు భద్రతా బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో తొమ్మిది మంది మావోయిస్టులు హతమయ్యారు. సీఆర్పీఎఫ్, కోబ్రా బెటాలియన్, డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ , స్పెషల్ టాస్క్ ఫోర్స్ సంయుక్త బృందం - బస్తర్ డివిజన్‌లోని బీజాపూర్ జిల్లా , గంగలూర్ లెంద్రా అడవుల్లో జరిపిన గాలింపు చర్యలలో భాగంగా ఈ ఎదురుకాల్పుల సంఘటన చోటు చేసుకుంది. కాల్పుల అనంతరం 9 మంది మావోయిస్టుల మృత దేహాలను భద్రతా సిబ్బంది స్వాధీనం చేసుకుంది. సంఘటనా స్థలంలో కొన్ని ఆయుధాలు , మందుగుండు సామగ్రిని కూడా స్వాధీనం చేసుకున్నారు. ఆ ప్రాంతంలో ఇంకా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.
NSD

**TRAI - BROADCASTING POLICY:** 2024 జాతీయ ప్రసార విధానాన్ని రూపొందించేందుకు సలహాలు, సూచనలు కోరుతూ భారత టెలికాం నియంత్రణ ప్రాధికార సంస్థ ట్రాయ్ ఈరోజు ఒక సంప్రదింపుల పత్రాన్ని విడుదల చేసింది . ప్రసార రంగం వేదంగా అభివృద్ధి సాధిస్తుందని మన దేశ అర్ధ వ్యవస్థకు తన వంతు కృషి అందించేందుకు ఎంతగానో అవకాశం

కలిగి ఉందని కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలియజే సింది. ప్రసార రంగానికి అభివృద్ధికి సంబంధించిన దార్శనికథ లక్ష్యాలు , వ్యూహాలకు సంబంధించిన విధానానికి సలహాలు, సూచనలు కావాలని , కొత్త ఆవిర్భావ సాంకేతిక పరిజ్ఞానాల రంగంలో ప్రసార రంగంలో పెరుగుదల ఎంతో కీలకమని మంత్రిత్వ శాఖ పే ర్కొంది. భారత్ను గ్లోబల్ కంటెంట్ హబ్ గా మార్చే లక్ష్యంతో ప్రసార రంగంలో ఉన్న అనే అంశాలు , సమస్యల గురించి ఈ సంప్రదింపుల పత్రంలో ప్రస్తావించారు . ప్రజాసేవ ప్రచార రంగాన్ని పటిష్ట పరచడం మీడియా వినోద రంగంలో వివిధ అంశాలకు సంబంధించిన సమస్యలు , పైరసీని ఎదుర్కోనడం, కంటెంట్ భద్రత ఉండేలా చూడడం మొదలైన అంశాల గురించి ఈ పత్రంలో పేర్కొన్నారు. 2024 జాతీయ ప్రస్తార విధాన రూపకల్పనకు సలహాలు , సూచనలు అనే ఈ పత్రాన్ని ఏప్రిల్ 30వ తేదీ నాటి కల్లా భాగస్వాముల నుంచి స్పందన కోరే లక్ష్యంతో రూపొందిం చినట్లు దీన్ని ట్రై వెబ్సైట్లో అందుబాటులోకి తెచ్చామని పేర్కొంది.

NSD

**HIMANI RANA SSP-I 02.04.2024**
**SC - PATANJALI**

The Supreme Court today came down heavily on Patanjali Ayurved, its Managing Director Acharya Balkrishna and its co-founder Baba Ramdev in the misleading advertisements case. A Bench of Justices Hima Kohli and Ahsanuddin Amanullah was hearing a petition filed by the Indian Medical Association against Patanjali's advertisements attacking allopathy and making claims about curing certain diseases. The court was not content with the affidavit filed by Balkrishna and said it will not accept the explanation provided. The court also asked the Ministry of AYUSH why it had not acted against Patanjali for the ads belittling contemporary medicine. The apex court, however, gave Ramdev and Balakrishna one last chance to file the affidavit in one week.

**<><>PAYAL/NET/1712 HRS**

**HIMANI RANA SSP-I 02.04.2024**

**SC- SANJAY SINGH**